**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 07 అక్టోబరు, 2022.**

**గ్రామ సర్పంచ్‌ల అరెస్టులకు ఖండన**

గ్రామ పంచాయితీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచాయితీలకు బదిలీ చేయాలని కోరుతూ ఈ రోజు పంచాయితీ రాజ్ శాఖ అధికారుల వద్దకు వెళ్ళిన సర్పంచ్‌లను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల నిధులను మళ్ళించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

గ్రామ పంచాయితీలకు కేటాయించిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రు.7,500 కోట్లు సర్పంచ్‌లు, పాలక వర్గ సభ్యుల అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే బదలాయించుకున్నది. విద్యుత్ బకాయిలు పేరుతో జమ చేసుకోవడానికి జివోలు జారీ చేసింది. ఫలితంగా నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయి. గ్రామ పంచాయితీలకు న్యాయంగా దక్కాల్సిన నిధులు జమ చేయాలని గత కొంత కాలంగా సర్పంచ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదు.

నిధుల అంశంపై పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో చర్చించడానికి విజయవాడకు వచ్చిన వారితో పంచాయితీరాజ్ శాఖ అధికారులు బెదిరింపు ధోరణిలో మాట్లాడి పోలీసులతో నెట్టివేయించారు. వారికి కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా సుమారు 100 మంది సర్పంచ్‌లను అరెస్టు చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌లపై దౌర్జన్యం చేయడం గర్హనీయం. కమిషనర్ కార్యాలయానికి రాకుండా ముందస్తు నోటీసులు ఇచ్చారు. అర్ధరాత్రి ఇళ్ళకు వెళ్ళి భయభ్రాంతులకు గురి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక వైఖరి విడనాడి పంచాయితీల నిధులు వెంటనే జమ చేయాలి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి